E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 01-07-2025 (వారం) మంగళవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



గ్రూప్ 1 పిటిషన్లపై హైకోర్టులో విచారణ » 2లో

రైల్వే టికెట్ క్యాన్సిలేషన్.. ప్రయాణికులకు ఊరట! » 4లో



మాటిస్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు అంటూనే రిలీజ్ వాయిదా » 5లో




యానిమల్ ఎఫెక్ట్..'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ పాత్ర ఎలా ఉండబోతుందంటే. » 5లో



ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డ్‌పై యశస్వి జైస్వాల్ కన్ను » 6లో



# ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడు

ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడ
16 మంది కార్మికులు, ఉద్యోగులు దుర్మరణం!
36 మందికి కాలిన గాయాలు..
పలువురి పరిస్థితి విషమం
కుప్పకూలిన భవనాలు.. శిథిలాల కింద మరికొందరు..
మృతుల సంఖ్య పెరిగే అవకాశం



ఈ కబురు, సంగారెడ్డి/పటాన్‌చెరు టౌన్/పటాన్‌చెరు/రామచంద్రాపురం/జిన్నారం/చందానగర్: ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరున్న పాశమైలారంలోని సిగాచి అనే ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో సోమవారం భారీ పేలుడు సంభవించింది. కంపెనీలోని రియాక్టర్ పేలిపోగా దాని తీవ్రతకు మూడంతస్తుల భవనాలు రెండు కుప్పకూలిపోయాయి. పరిశ్రమ పైకప్పు, రేకులు, ఇతర యంత్ర భాగాలు ఎగిరి వంద మీటర్ల దూరంలో పడ్డాయి. యంత్రాల భాగాలు చెల్లాచెదురయ్యాయి. భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. ఆ ప్రదేశమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఆ సమయంలో అక్కడ పని చేస్తున్న 100 మందికి పైగా కార్మికులు, ఉద్యోగులు పేలుడు ధాటికి చెల్లాచెదురుగా పడిపోయారు. శరీరాలు ఛిద్రమైపోయాయి. 10 మంది అక్కడికక్కడే సజీవ దహనం కాగా ఇద్దరు ఆస్పత్రుల్లో మృతి చెందినట్లు తెలుస్తోంది. మొత్తం 16 మంది మరణించినట్లు అనధికారిక సమాచారంకాగా, మంత్రులు దామోదర, వివేక్ మాత్రం 12 మంది మరణించినట్లు ప్రకటించారు. మృతదేహాలను గుర్తించలేని పరిస్థితి నెలకొంది. సుమారు 36 మంది గాయపడ్డారు. 20 మందికి పైగా కార్మికులకు 80 శాతానికి పైగా కాలిన గాయాలయ్యాయి. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. క్షతగాత్రులను సమీపంలో ఉన్న పటాన్‌చెరు, చందానగర్, మదీనాగూడ, మియాపూర్‌లలోని పలు ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. భవనాల శిథిలాల కింద మరింత మంది కార్మికులు, ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. పరిశ్రమ ఆవరణలో భీతావహ వాతావరణం నెలకొంది. ఘటనా స్థలాన్ని మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పోలీసు ఉన్నతాధికారులు, ఇతర అధికారులు సందర్శించారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఘోర దుర్ఘటనపై ప్రధాని మోదీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తదితర ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు.

**బ్లోయర్ పేలి.. రియాక్టర్‌కు అంటుకుని..**

మందుల తయారీకి సంబంధించిన ఈ పరిశ్రమలో కన్సిస్టెన్స్ మైక్రోస్టెల్లయిన్ సెల్యులర్ పౌడర్‌ను ఉత్పత్తి చేస్తారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం.. ఉదయం 9.10 గంటల ప్రాంతంలో మొత్తం 111 మంది కార్మికులు, ఉద్యోగులు విధుల్లో ఉన్నారు. అంతా పనిలో నిమగ్నమై ఉండగా తొలుత హెయిర్ బ్లోయర్ పేలింది. దీంతో ఎగసిన మంటలు సమీపంలో ఉన్న రియాక్టర్‌కు అంటుకోవడంతో చెవులు చిల్లులు పడిపోయేంత శబ్దంతో భారీ పేలుడు సంభవించింది. భూమి కంపించినట్టు అయ్యింది. కొందరు కార్మికులు వెంటనే బయటకు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు.

**మృతుల్లో యాజమాన్య ప్రతినిధి?**

మృతులు, గాయపడిన వారిలో ఎక్కువగా ఒడిశా, బిహార్, యూపీ వాళ్లే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. మరణించిన వారిలో ఫ్యాక్టరీ యాజమాన్యానికి చెందిన గోవన్ అనే వ్యక్తి కూడా ఉన్నారని అధికారవర్గాలు వెల్లడించాయి. ఆయన ఫ్యాక్టరీలోకి వచ్చిన కొద్ది సేపటికే ఈ పేలుడు సంభవించిందని తెలిపాయి.

**అర్ధరాత్రి వరకు కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్**

సిగాచి పరిశ్రమ భవనాల శిథిలాల కింద కార్మికులు చిక్కుకుపోయి ఉంటారనే అంచనాతో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. హైడ్రా, అగ్నిమాపక సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. భారీ కట్టర్లు, క్రేన్‌లు, హిటాచీలతో శిథిలాల తొలగింపును చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం కురిసిన చిన్న పాటి వర్షం సహాయక చర్యలకు కొంత అంతరాయం కలిగించింది. అయితే రెస్క్యూ ఆపరేషన్ అర్ధరాత్రి వరకు కొనసాగింది. మంగళవారం కూడా శిథిలాల తొలగింపు చర్యలు కొనసాగనున్నాయి.

**మిన్నంటిన రోదనలు.. ఆందోళన**

కార్మికుల కుటుంబసభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. విధులకు హాజరై ఆచూకీ లేకుండా పోయిన వారి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. తమ వారి ఆచూకీ అధికారులను ఆరా తీశారు. వారి నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఆందోళనకు దిగారు.

తరువాయి 2లో



## 'బనకచర్ల'కు అనుమతులు నిరాకరించిన కేంద్రం

ఈ కబురు: బనకచర్లపై ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఒత్తిళ్ల మేరకు ప్రాజెక్టు అనుమతులపై వెనక్కి తగ్గింది. గోదావరి నదిపై నిర్మిస్తున్న బనకచర్లకు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. ప్రాజెక్టు కోసం కోరిన పర్యావరణ అనుమతులను తిరస్కరించింది. దాంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పోరాటానికి ఫలితం లభించింది. ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును మొదటి నుంచీ రాష్ట్ర ప్రభుత్వం విమర్శిస్తూనే ఉంది. ఆ ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని కేంద్రం ముందు చాలా సందర్భాల్లోనూ పెట్టింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ ప్రాజెక్టును ఒప్పకునేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. అందులో భాగంగా కేంద్రానికి లేఖలు రాసి ఊరుకోకుండా.. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను సైతం కలిశారు. ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని కోరారు. అవసరమైతే న్యాయపోరాటానికీ వెళ్తామని చెప్పారు.

తరువాయి 2లో

## బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా



ఈ కబురు,హైదరాబాద్: గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీ కి రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు

» 2లో

## 5 దేశాలు.. 8 రోజులు.. ప్రధాని మోదీ విదేశీ పర్యటన ఇలా!

ఈ కబురు,ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జూలై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు



తరువాయి 2లో

## ఎట్టకేలకు వీడిన సస్పెన్స్.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు



ఈ కబురు: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచందర్ రావు పేరు ఖరారైంది. ఈ మేరకు ఆయనను నామినేషన్ వేయించాలంటూ పార్టీ అధిష్టానం నుంచి రాష్ట్ర అధినాయకత్వానికి ఆదేశాలు అందాయి. ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు రామచందర్ రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే, ఇవాళ ఉదయం తెలంగాణ బీజేపీ కీలక నేతలకు అధిష్టానం నుంచి సమాచారం వచ్చినట్లుగా తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు అధ్యక్ష అభ్యర్థికి అధికారికంగా సమాచారం ఇస్తామని హైకమాండ్ చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పలువురు నేతలు అందుబాటులో ఉండాలని ఫోన్లు కూడా వెళ్లాయి. రాష్ట్ర అధ్యక్ష పదవిపై బీజేపీ అధినాయకత్వం తీవ్ర స్థాయిలో సమాలోచలు చేసింది. బరిలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, నిజామబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపించాయి. అయితే, అనూహ్యంగా అధ్యక్ష పదవికి రామచందర్ రావు పేరును ఫిక్స్ చేశారు.

తరువాయి 2లో

## ఇరాన్ అణు కార్యక్రమం నెలల్లోనే పుంజుకొంటుంది: ఐఏఈఏ

ఈ కబురు: ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా చేసిన దాడుల ప్రభావం కొన్ని నెలలు మాత్రమే ఉంటుందని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) అధిపతి రఫేల్ గ్రాసీ పేర్కొన్నారు. ఇరాన్ అణు కేంద్రాలను నుజ్జునుజ్జు చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనకు ఇది పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. టెహ్రాన్ మరికొన్ని నెలల్లోనే అణు ఇంధనం శుద్ధి చేయడాన్ని ప్రారంభించగలదని చెప్పారు. ఈ వ్యాఖ్యలు దాడి అనంతరం వెలువడిన పెంటగాన్ ఇంటెలిజెన్స్ నివేదికలో ఇచ్చిన సమాచారానికి మరింత బలం చేకూర్చేలా ఉన్నాయి.

"నిజం చెప్పాలంటే.. అంతా మాయమైపోయిందని, అక్కడేమీ మిగల్లేదని ఎవరూ చెప్పలేరు. అమెరికా రెండు అణు కేంద్రాలపై 14 బంకర్ బస్టర్ బాంబులు వేసింది. తీవ్రంగా నష్టం వాటిల్లింది. కానీ, పూర్తిగా నాశనమైపోలేదు" అని రాఫేల్ గ్రాసీ పేర్కొన్నారు. ఆ రెండు కేంద్రాల్లో 18,000 సెంట్రిఫ్యూజ్‌లు ఉండొచ్చని గతంలో ఆయన అంచనా వేశారు. వాస్తవానికి డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ రిపోర్టు పూర్తిగా బంకర్ బస్టర్ బాంబులు ప్రయోగించిన యురేనియం శుద్ధి కేంద్రాల పైనే ఉంది. కానీ, ఇతర గ్రూపుల నుంచి వచ్చిన విశ్లేషణల ప్రకారం ఇరాన్‌కు అతిపెద్ద దెబ్బ ఇస్ఫహాన్‌లో తగిలింది. ఇక్కడ శుద్ధి చేసిన యురేనియంను లోహంగా మార్చేందుకు అవసరమైన ల్యాబ్ అమెరికా దాడిలో ధ్వంసమైంది. ఇది మాత్రం టెహ్రాన్‌కు ఇబ్బందికర విషయమే. అణ్వాయుధం తయారీకి ఈ ప్రక్రియ చాలా కీలకం. మరోవైపు ఇరాన్ ఉన్నతాధికారుల సంభాషణలను ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టి విశ్లేషించాయి. వారు ఊహించినంత నష్టం వాటిల్లలేదని దీనిని బట్టి తెలుస్తోంది. ట్రంప్ మాత్రం ఇంటెలిజెన్స్ నివేదికలు లీక్ చేసిన సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌ను కోర్టుకు లాగాలని నిర్ణయించుకొన్నారు. ఈ విషయాన్ని ఆయన ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. తాము చట్ట ప్రకారం వెళ్లి.. "జాతీయ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని వారికి ఎవరు ఇచ్చారో వెల్లడించాలి" అని కోరతామన్నారు. మరోవైపు ఇరాన్ దౌత్యవేత్త అమిర్ సయిదీ ఇరావని కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ యురేనియం శుద్ధి ప్రక్రియ ఎప్పటికీ ఆగదని తేల్చిచెప్పారు. శాంతియుత అణు కార్యక్రమం కోసం ఇలా చేసే హక్కు ఇరాన్‌కు ఉందన్నారు.



## ట్రంప్, నెతన్యాహులపై ఇరాన్ 'ఫత్వా'.. పశ్చాత్తాపపడేలా చేయాలని పిలుపు

» 3లో



## పసుపు బోర్డు ఓకే.. నిధులేవీ?.. అమిత్ షాకు వామపక్ష నేతల ప్రశ్న



»3లో

మొదటి పేజీ తరువాయి

# ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడు



మిన్నంటిన రోదనలు.. ఆందోళన

కార్మికుల కుటుంబసభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. విధులకు హాజరై ఆచూకీ లేకుండా పోయిన వారి కుటుంబస భ్యుల రోదనలు మిన్నంటాయి. తమ వారి ఆచూకీ అధి కారులను ఆరా తీశారు. వారి నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఆందోళనకు దిగారు. పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రి దామోదర రాజనర్సింహ నాలుగు గంటల పాటు అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్‌కు పలు సూచ నలిచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని పరిశ్రమల శాఖ ఫైర్ సేఫ్టీ అధికా రులను ఆదేశించారు. ఎయిర్ ఫైర్ సిస్టమ్‌లో ప్రెషర్ వల్లే సిగాచీ పరిశ్రమలో ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ స్పష్టం చేశారు. ఇప్ప టికే పరిశ్రమల శాఖ అధికారులు దీనిపై విచారణ ప్రా రంభించారని తెలిపారు. ప్రభుత్వం తరఫున మెరుగైన ఎక్స్‌గ్రేషియా అందించేందుకు కృషి చేస్తామన్నారు.

రాజకీయం చేయొద్దు: మంత్రులు

పేలుడు ఘటనలో గాయపడిన వారిలో హేమ సుందర్, ధర్మరాజ్ ప్రసాద్, రాజేష్ కుమార్ చౌదరి, కమలేష్ ముఖియా, చందన్‌కుమార్ నాయక్, నగ్నజి త్, అభిషేక్ కుమార్, అజిత్ తివారి, సంజయ్‌కుమా ర్, యశ్వంత్ కుమార్, ధన్‌వీర్ కుమార్, సంజయ్ ముఖియా, రాజశేఖర్‌రెడ్డి, దేవనంద్, గణేష్ కుమార్, సంజయ్‌కుమార్ యాదవ్, నీలాంబర్ బట్రా, సమీర్, అమర్జిత్, అర్జున్‌కుమార్, అజిమ్ అన్సారీలను మియాపూర్ మదీనాగూడలోని ప్రణామ్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడ చికిత్స పొందుతూ అభిషేక్ కుమార్, అజిత్ తివారి మృతి చెందారు. ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రివర్గా లు వెల్లడించాయి. ఆస్పత్రిలో ఉన్నవారిని మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. దీనిపై ఎవరూ ఎలాంటి రాజకీయం చేయవద్దని కోరారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరి స్తుందని చెప్పారు.

సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం..

సిగాచీ పరిశ్రమలో ప్రమాదం నేపథ్యంలో బాధిత కు టుంబాలకు సహాయం కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. తక్షణ సహాయం కోసం సంబంధిత వ్యక్తులు 08455-276155 నంబర్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు సీఎం సందర్శన

సిగాచి పరిశ్రమను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగ ళవారం ఉదయం 10 గంటలకు సందర్శించనున్నా రు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించనున్నారు. అక్కడి కార్మికులతో మాట్లాడనున్నారు. సహాయక చర్యలను కూడా పరిశీలిస్తారు.

కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: కేసీఆర్

సిగాచి పరిశ్రమ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. ప్రమాదానికి కారణాలపై విచారణ జరిపించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని, చనిపోయిన కార్మికులు, ఉద్యోగుల కు టుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఇలావుండగా పాశమైలారం పరిశ్ర మలో రియాక్టర్ పేలుడు అత్యంత విషాదకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పలువురు కార్మికులు చనిపోయారన్న వార్త తనను తీవ్రంగా కలచి వేసిందని అన్నారు. రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధానిసంగారెడ్డి జిల్లాలో సంభవించిన పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రధాని తక్షణ ఆర్థిక సాయం ప్రకటించారు.

ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి (పీఎంఎన్‌ఆ ర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు చొప్పున, గాయపడ్డ వారికి రూ.50 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. 'ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నా. తమకు ప్రియమైన వారిని కోల్పో యిన వారికి సంతాపం తెలియజేస్తున్నా. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా..' అని మోదీ పేర్కొన్నారు. 'ఈ ఘోర ప్రమాదం గురించి విని చాలా బాధ కలిగింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు తక్షణ సహాయ, రక్షణ చర్యలు చేపడుతున్నారు..' అని రాహుల్ పేర్కొన్నారు. 'ఈ ఘోర ప్రమాదంలో అమూల్యమైన ప్రాణాలు పోవడం ఎంతో దురదృష్ట కరం. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపం..' అని ఖర్గే అన్నారు.

సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. ప్రమాదంపై ఆరా

ఈ కబురు, హైదరాబాద్: పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణ సహాయక చర్యలకు ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌ను అడిగి తెలుసుకున్నారు. డీజీపీ జితేందర్, సీఎస్ రామకృష్ణారావుతో సమీక్షించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశిం చారు. సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసా గించేందుకు, వాటిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం తరఫున సీఎస్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ స్పెషల్ సీఎస్, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఆరోగ్య శాఖ కార్యదర్శి, ఫైర్‌స ర్వీసెస్‌అడిషనల్‌డీజీని సభ్యులుగా నియమించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సిఫారసు చేసే బాధ్య తను కమిటీకి అప్పగించారు.

మొదటి పేజీ తరువాయి

# బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా



ఈ కబురు,హైదరాబాద్: గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీ కి రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తు న్నట్లు వెల్లడించారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఇవాళ ఉదయం సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగు తోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని ఆయన అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వ్యాఖ్యానించారు. తెలంగా ణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

" నామినేషన్ వేయడానికి వెళ్లాను. దరఖా స్తు కూడా తీసుకున్నాను. జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారు. పార్టీలో ఉంటారా సస్పెండ్ చేయాలా అని హెచ్చరించారు. ముగ్గురు సభ్యులు నా దర ఖాస్తుపై సంతకం చేశారు. ఇంకా ఏడుగురు సభ్యుల సంతకం అవసరం. దీంతో నామినే షన్ వేయడం కుదరలేదు. అందుకు కిషన్‌రె డ్డికి రాజీనామా లేఖ ఇచ్చి.. ఆమోదించాల ని కోరాను. రాజాసింగ్ మా ఎమ్మెల్యే కాదు సస్పెండ్ చేయాలని స్పీకర్‌కు చెప్పాలని కిషన్‌రెడ్డికి చెప్పా. 2014 నుంచి ఇబ్బం దులు ఎదుర్కొంటున్నా" అని రాజాసింగ్ అన్నారు.

మొదటి పేజీ తరువాయి


# 5 దేశాలు.. 8 రోజులు.. ప్రధాని మోదీ విదేశీ పర్యటన ఇలా!

ఈ కబురు,ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జూలై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటి స్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించి.. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తున్న ప్రధాని.. ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్‌లోని పలు కీలక దేశాలతో భారత్ సంబంధాలను విస్తరించడమే లక్ష్యంగా తన పర్యటన కొనసాగించనున్నారు. దీంతో గత 11 ఏళ్లలో మోదీ అత్యంత సుదీర్ఘమైన దౌత్య పర్యటనల్లో ఇదీ ఒకటి కానుంది. జులై 9 వరకు కొనసాగే ఎనిమిది రోజుల పర్యటనలో ప్రధాని రెండు ఖండాలను కవర్ చేయనున్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకేసారి ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. 2016లో ఆయన అమెరికా, మెక్సికో, స్విట్జర్లాండ్, ఆఫ్గానిస్థాన్, ఖతార్‌లో ఒకేసారి పర్యటించా రు. అలాగే, 2015 జులైలో ఆయన ఎనిమిది రోజుల పాటు ఆరు దేశాల్లో పర్యటించారు. ఆ సమయంలో రష్యాతో పాటు మధ్య ఆసియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగింది. ఇకపోతే.. ఈసారి జరగనున్న సుదీర్ఘ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటన సందర్భం గా మోదీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వా మ్యాన్ని సమీక్షించనున్నారు. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారం తదితర అంశాలపై ఆ దేశాధ్యక్షుడితో చర్చి స్తారని విదేశాంగ శాఖ తెలిపింది. అనంతరం ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగొలలో జులై 3, 4 తేదీల్లో పర్య టించనున్నారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అనంతరం జులై 4న అర్జెంటీనాకు వెళ్లనున్న ప్రధాని మోదీ.. 5వ తేదీ వరకు అక్కడే పర్యటిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధాని ద్వైపాక్షిక పర్య టన భారత్, అర్జెంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

అనంతరం బ్రెజిల్‌లో 5నుంచి 8వ తేదీ వరకు ప్రధాని మోదీ పర్యటిస్తారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా జర గనున్న 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొని ప్రపంచంలో పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నా రు. ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించే వకాశం ఉంది. అలాగే, ఈ సదస్సు నేపథ్యంలోనే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అనంతరం 9న నమీబియాకు వెళ్లి.. ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. నమీబియా పార్లమెంటులోనూ ప్రధాని ప్రసంగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. నమీబియాలో ప్రధాని పర్యటన ఆ దేశంతో భారత్‌కు ఉన్న బహుముఖ, లోతైన చారి త్రక సంబంధాలను పునరుద్ఘాటిస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది.

మొదటి పేజీ తరువాయి

# గ్రూప్ 1 పిటిషన్లపై హైకోర్టులో విచారణ



**ఈ కబురు : తెలంగాణ హైకోర్టులో నేడు గ్రూప్ 1 పిటిషన్లపై విచారణ జరిగింది. TGPSC నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష సమాధాన పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్లపై నేడు విచారణ జరగగా.. ఈ విచారణ రేపు కూడా కొనసాగనుంది. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ నంబర్ల మార్పిడి, పేపర్ వాల్యుయేషన్ ప్రక్రియలో అవకతవకలు వంటి అక్రమాలు జరిగాయని.. పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని పిటిషన్లో కోరారు. అయితే గ్రూప్ 1 నియామక ప్రక్రియను గతంలోనే హైకోర్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది. కానీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుపుకోడానికి అనుమతించింది.**

# 'బనకచర్ల'కు అనుమతులు నిరాకరించిన కేంద్రం



ఈ కబురు: బనకచర్లపై ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఒత్తిళ్ల మేరకు ప్రా జెక్టు అనుమతులపై వెనక్కి తగ్గింది. గోదావరి నదిపై నిర్మిస్తున్న బనకచర్లకు పర్యావరణ అనుమతులు ఇవ్వ లేమని తేల్చిచెప్పింది. ప్రాజెక్టు కోసం కోరిన పర్యావరణ అనుమతులను తిరస్కరించింది. దాంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పోరాటానికి ఫలితం లభించింది. ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరిబనకచర్ల ప్రాజెక్టును మొదటి నుంచీ రాష్ట్ర ప్రభుత్వం విమర్శిస్తూ నే ఉంది. ఆ ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని కేంద్రం ముందు చాలా సందర్భాల్లోనూ పెట్టింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ప్రాజెక్టును ఒప్పుకునేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. అందులో భాగంగా కేంద్రానికి లేఖలు రాసి ఊరుకోకుండా.. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను సైతం కలిశారు. ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని కోరారు. అవసరమైతే న్యాయపోరాటానికీ వెళ్తామని చెప్పారు. ఏపీ ప్రభుత్వం బనకచర్లను నిర్మించ తలపెట్టినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందిస్తూనే ఉంది. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఇప్పటికే పలు సందర్భాల్లో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా 1980 గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (జీడబ్ల్యూ డీటీ) అవార్డును, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 నిబంధనలను ఏపీ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్న విష యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టుపై అభ్యంత రాలను తెలుపుతూ జనవరి 22, 2025న కేంద్ర ఆర్థిక, జల్ శక్తి మంత్రులకు లేఖలు రాశారు. అయితే.. దీనికి సంబంధించి మే 28, 2025న కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నుండి రిప్లై వచ్చింది. గోదావరిబనకచర్ల లింక్ స్కీమ్‌కు సంబంధించి డీపీఆర్ ఇంకా కేంద్ర ప్రభు త్వానికి అందలేదని, అందిన తర్వాత అమలులో ఉన్న మార్గదర్శకాలు, ప్రస్తుత ట్రిబ్యునల్ అవార్డులు/అంత రాష్ట్ర ఒప్పందాలు/ఏపీఆర్ఏ 2014లోని వివిధ నిబం ధనల ప్రకారం పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే.. జూన్ 3న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను న్యూ ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో గోదావరిబనకచర్ల ప్రాజెక్టుపై తమ అభ్యంతరాలను తెలియజేశారు. రేవం త్‌రెడ్డి కూడా మార్చి 3న ఈ ప్రాజెక్టుకు అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రికి లేఖ రాశారు. జూన్ 13న కూడా కేంద్ర జల్ శక్తి మంత్రికి మరో లేఖ రాశారు. పర్యా వరణ అనుమతులు ఇవ్వొద్దని కోరారు.

ఎంపీలతో అఖిలపక్ష సమావేశం

బనకచర్లపై కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపీలతో అఖిలపక్షం సమావేశం సైతం ని ర్వహించింది. అన్నిపార్టీల ఎంపీలను ఆహ్వానించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. బనకచర్లతో రాష్ట్రానికి ఏ విధంగా నష్టం జరగబోతున్నదో సుదీర్ఘం గా చర్చించారు. ప్రాజెక్టును నిర్మాణాన్ని అడ్డుకోవడమే తమ లక్ష్యమని అంతా ఏకగ్రీవానికి వచ్చారు. అటు బీజేపీ నుంచి కూడా ఎంపీలు హాజరయ్యారు. వారు కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చే అంశంపై చర్చించారు. ప్రాజెక్టును అడ్డుకునేందుకు శతవిధాలా ప్రభుత్వం ప్ర యత్నించింది. దాంతో కేంద్రం ఎట్టకేలకు పర్యావరణ అనుమతులు నిలిపివేస్తూ రిప్లై ఇవ్వడంతో అంతా ఊపి రిపీల్చుకున్నారు.

నేడు ప్రజాప్రతినిధులకు పీపీటీGovtకాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లకు నేడు బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నారు. ప్రజాభవన్‌లో నిర్వహిం చే ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రివర్గ బృందం మొత్తంగా హాజరుకానుంది. ప్రధానంగా ప్రాజెక్టుపై అందరికీ అవ గాహన కల్పించాలనే లక్ష్యంతో మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి నేతృత్వంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

# ఎట్టకేలకు వీడిన సస్పెన్స్.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు



ఈ కబురు: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడిగా మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామ చందర్ రావు పేరు ఖరారైంది. ఈ మేరకు ఆయనను నామినేషన్ వేయించాలంటూ పార్టీ అధిష్టానం నుంచి రాష్ట్ర అధినాయక త్వానికి ఆదేశాలు అందాయి. ఇవాళ మధ్యా హ్నం 2 గంటలకు రామచందర్ రావు నా మినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే, ఇవాళ ఉదయం తెలంగాణ బీజేపీ కీలక నేతలకు అధిష్టానం నుంచి సమాచారం వచ్చినట్లుగా తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు అధ్యక్ష అభ్యర్థికి అధికారికం గా సమాచారం ఇస్తామని హైకమాండ్ చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యం లోనే పలువురు నేతలు అందుబాటులో ఉండాలని ఫోన్లు కూడా వెళ్లాయి. రాష్ట్ర అధ్య క్ష పదవిపై బీజేపీ అధినాయకత్వం తీవ్ర స్థాయిలో సమాలోచలు చేసింది. బరిలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, నిజామబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, రా జ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపిం చాయి. అయితే, అనూహ్యంగా అధ్యక్ష పదవికి రామచందర్ రావు పేరును ఫిక్స్ చేశారు. రాష్ట్రంలో RSSతో పాటు పార్టీలోని సీనియర్ నేతలంతా అధ్యక్ష పదవికి రామ చందర్ రావు పేరును సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది.

కాగా, నారపరాజు రామచందర్ రావు 1959 ఏప్రిల్ 27న హైదరాబాద్‌లో జన్మిం చారు. పాఠశాల విద్యతో పాటు ఇంటర్మీడి యట్ పూర్తి అయ్యాక సికింద్రాబాద్ రైల్వే డిగ్రీ కాలేజీలో చేరి స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. 198285 ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శిగా ఉన్నారు. అదే విధంగా భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర తొలి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అనంతరం భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్ర దేశ్ శాఖ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా నియమితులయ్యారు.

రామచందర్ రావు 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎన్నికల్లో మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణ ప్ర త్యేక రాష్ట్రం ఏర్పడ్డాక 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజక వర్గం నుంచి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థి చింతల కనకారెడ్డి చేతిలో 2,768 ఓట్ల తేడాతో ఓటమి చెందాడు. అదేవిధంగా 2015లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో మహబూబ్‌నగ ర్ రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల పట్టభ ద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థి జి.దేవీప్ర సాద్ రావుపై గెలిచి తొలిసారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.

అనంతరం 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్ని కల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు చేతిలో 73,698 ఓట్ల తేడాతో ఓటమి చెందాడు. 2021లో జరిగిన తెలంగాణ శాసనమండ లి ఎన్నికల్లో మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల నియో జకవర్గం నుంచి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి సురభి వాణిదేవి చేతిలో ఓడారు. పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు 2024 జనవరి 8న లోక్‌సభ ఎన్ని కల నేపథ్యంలో రామచందర్ రావును

# సున్నం చెరువులో 'హైడ్రా'మా...

## ఆక్రమణలను కూల్చివేసిన హైడ్రా

## కబ్జాలు ఓ వైపు... కూల్చివేతలు మరోవైపా... :ఎమ్మెల్యే గాంధీ

## హైడ్రా కూల్చివేతలను అడ్డుకున్న నీటి వ్యాపారి అరెస్టు

ఈకబురు,శేరిలింగంపల్లి: మాదాపూర్ సున్నం చెరువు ఆక్రమణల కూల్చివేతల్లో హైడ్రామా చోటుచేసుకుంది. సున్నం చెరువు ఎఫ్ టిఎల్, బఫర్ జోన్లను ఆక్రమించి చేపట్టిన పలు నిర్మాణాలు, అక్రమ నీటి వ్యాపార స్థావరాలను సోమవారం హైడ్రా అధికారులు కూల్చివేశారు. కాగా సున్నం చెరువు హద్దులు నిర్ణయించకుండా హైడ్రా ఆధికారులు ఏకపక్షంగా కూల్చివేతలు చేపడుతున్నారని.. కబ్జాలు ఓవైపు జరిగితే అధికారులు మరోవైపు కూల్చివేతలు చేపడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులు సి ఎస్ సొసైటీలో చేపట్టిన కూల్చివేతలను ఎమ్మెల్యే అడ్డుకున్నారు. మరోవైపు సున్నం చెరువు నీటిలో అక్రమ నీటి వ్యాపారం చేపడుతున్న ఓ నీటి వ్యాపారి హైడ్రా కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా, మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. సున్నం చెరువు పునరుద్ధరణ పనులను హైడ్రా స్పీడప్ చేసింది. ఈ క్రమంలో ఫుల్ ట్యాంక్ పరిధిలో మిగిలిన ఆక్రమణలను సోమవారం తొలగించింది. విషతుల్యం అని తెలిసినా.. సున్నం చెరువులో బోర్ల ద్వారా నీటి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు చేపట్టింది. పదుల సంఖ్యలో ఉన్న బోర్లను తొలగించడంతో పాటు ట్యాంకర్లను సీజ్ చేశారు. బోర్లకు ఆనుకుని వేసిన షెడ్లను కూల్చివేశారు. సున్నం చెరువు నీరు విషతుల్యమని పీసీబీ పరీక్షలు తేల్చిచెప్పినా... చెరువులో అక్రమ నీటి వ్యాపారం చేస్తున్న వెంకటేష్ అనే వ్యక్తి హైడ్రా కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా, మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు.

### ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణల పైనే చర్యలు : హైడ్రా

సున్నం చెరువు కూల్చివేతల నేపథ్యంలో హైడ్రా అధికారులు మాట్లాడుతూ 1970లో సర్వే ఆఫ్ ఇండియా టోపో షీట్‌ల ప్రకారం సున్నం చెరువు విస్తీర్ణం 26 ఎకరాలని, ఈ క్రమంలోనే 2016లో హెచ్ఎండీఏ ఈ చెరువు విస్తీర్ణాన్ని 32 ఎకరాలుగా ప్రాథమికంగా నిర్ధారించిందన్నారు. ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖలు 2014లో నిర్ధారించిన హద్దుల మేరకే నగరంలో చెరువుల పునరుద్ధరణ జరుగుతోందన్నారు. గతంలో వేసిన లే ఔట్‌ను ఏళ్లక్రితమే హుడా రద్దు చేసిందని, చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నందునే అక్కడ నిర్మాణాలు చేపట్టడానికి 10 ఏళ్లుగా అనుమతులు ఇవ్వడంలేదన్నారు. కోర్టు కేసుల్లో ఈ అంశం ఉందని ప్లాట్ యజమానులు చెబుతున్నారని, ఎవరైనా నష్టపరిహారానికి అర్హులైన వారు ఉంటే వెంటనే ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సున్నం చెరువులో బోరు బావుల నీరు విషతుల్యమని తెలిసినా వెంకటేష్ అనే వ్యక్తి నేతృత్వంలో నీటి వ్యాపారం కొనసాగుతోందని, వెంకటేష్‌కు చెందిన షెడ్డులో రూ. లక్షల మొత్తంలో ఉన్న నగదును మాధాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. సిండికేట్‌గా నీటి వ్యాపారంతో పాటు మందు పార్టీలకు అడ్డాగా సదరు షెడ్లను వాదుకున్నట్లు పోలీసులు గుర్తించారన్నారు. ఏకంగా చెరువులో బోర్లు వేసి నీటిని తోడి, విక్రయిస్తున్నారని తెలిపారు. దుర్గంధభరితంగా మారిన సున్నం చెరువు బోర్లలో ప్రమాదకర రసాయనాలు, భార లోహాలైన సీసం, కాడ్మియం, నికెల్ ఉందని.. ఇవి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని హైడ్రా గతంలోనే హెచ్చరించిందని, ఈ మేరకు పీసీబీ సైతం నివేదిక ఇచ్చిందన్నారు. కానీ అక్రమనీటి వ్యాపారులు సదరు నీటిని హాస్టళ్లు, నివాస సముదాయాలు, కార్యాలయాలకు సరఫరా చేస్తున్నారని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని అక్రమ బోర్లను తొలగించినట్లు తెలిపారు.



సున్నం చెరువులో కూల్చివేతలు చేపడుతున్న హైడ్రా అధికారులు

### కబ్జాలు ఓ వైపు... కూల్చివేతలు మరోవైపా : ఎమ్మెల్యే గాంధీ

సున్నం చెరువులో హైడ్రా అధికారుల కూల్చివేతలపై తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నం చెరువును ఆనుకొని ఉన్న సిఎస్ లేఔట్‌లో చేపడుతున్న కూల్చివేతలను అడ్డుకున్న ఎమ్మెల్యే గాంధీ చెరువులో కబ్జాలు ఓవైపు జరిగితే... హైడ్రా అధికారులు మరోవైపు కూల్చివేతలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సున్నం చెరువు హద్దులు నిర్ణయించకుండా హైడ్రా అధికారులు ఏ విధంగా కూల్చివేతలు చేపడుతున్నారని ప్రశ్నించారు. సున్నం చెరువు గతంలో ఉన్న హద్దుల ప్రకారం చెరువును రక్షించాలని, చెరువులో చేపట్టిన ఆక్రమణలను పూర్తిగా తొలగించి చెరువును అభివృద్ధి చేయాలన్నారు. సున్నం చెరువు ఆక్రమణకు పూర్తి బాధ్యత స్థానిక ఇరిగేషన్, రెవెన్యూ అధికారులదేనని ఆరోపించారు. చెరువుకు ఒకవైపు భారీ ఎత్తున మట్టిని నింపి కబ్జా చేసిన వారిని వదిలేసి మరోవైపు చెరువుతో సంబంధంలేని పేదల ఇళ్లను కూల్చివేయడం చట్టవిరుద్ధమన్నారు. సున్నం చెరువు హద్దులపై మంగళవారం చర్చిస్తానని హైడ్రా కమిషనర్ తనకు చెప్పారని కానీ సోమవారమే కూల్చివేతలు చేపట్టారని వాపోయారు. గతంలో సున్నం చెరువులో కబ్జాలు చేపడుతున్నారని తెలుసుకొని దగ్గరుండి జెసిబిలతో మట్టిని తొలగింఛాననిని గుర్తు చేశారు.
చెరువు హద్దులను పూర్తిస్థాయిలో గుర్తించి, అందుకు అనుగుణంగా చెరువులో వచ్చే ఆక్రమణలను తొలగించాలని సూచించారు.



హైడ్రా అధికారులను నిలదీస్తున్న ఎమ్మెల్యే గాంధీ



చెరువు ఆవరణలో కొనసాగుతున్న అక్రమ నీటి వ్యాపారం



సున్నం చెరువులో కూల్చివేతలు చేపడుతున్న హైడ్రా అధికారులు

# గోపన్ పల్లి ప్రైవేట్ హాస్టల్ లో వ్యక్తి ఆత్మహత్య



సమావేశంలో పాల్గొన్న రైతు కమిషన్ చైర్మన్

## మూడు రోజుల తరువాత వెలుగుచూసిన ఘటన

ఈకబురు, శేరిలింగంపల్లి : గోపన్ పల్లిలోని ఓ ప్రైవేట్ వర్కింగ్ హాస్టల్లో నివాసముంటున్న వ్యక్తి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు రోజుల తర్వాత ఈ ఘటన వెలుగు చూసింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..
వనపర్తి జిల్లా పానగల్ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన కె విజయ్(23) గోపనపల్లిలో ఓ నిర్మాణ సంస్థ చేపడుతున్న బహుళ అంతస్థుల నిర్మాణంలో ట్రాక్టర్ ను అద్దెకి తీసుకొని, అదే ట్రాక్టర్ కు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. గోపన్ పల్లి పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో గల జైశ్రీరామ్ మెన్స్ పీజీ హాస్టల్ లో నివాసం ఉంటున్నాడు. కాగా హాస్టల్ లోని రూమ్ నెంబర్ 23లో దుర్వాసన రావడంతో ఆదివారం రాత్రి 8 గంటలకు హాస్టల్ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు తెరిచి చూడగా గదిలో విజయ్ సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉన్నాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. మృతదేహం దుర్వాసన వస్తుండడంతో విజయ్ మూడు రోజుల క్రితమే ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం..
కాగా గోపన్ పల్లిలో చోటు చేసుకున్న ఆత్మహత్య ఘటన హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని కళ్లకు కడుతుంది. ఐటీ కారిడార్ పరిధిలో పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్న ప్రైవేట్ హాస్టళ్లు నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం శోచనీయం. హాస్టల్ గదిలో నివాసముంటున్న వ్యక్తి మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నా గమనించకపోవడం నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది. ఇష్టారీతిన హాస్టల్ లను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు హాస్టల్ గదుల్లోకి ఎవరు వస్తున్నారు.. ఎవరు ఉంటున్నారు.. అనే పట్టింపు లేకుండా ధనార్జనే ధ్యేయంగా కొనసాగిస్తున్నారు. దుర్వాసన వచ్చేవరకు వ్యక్తి ఆత్మహత్య విషయం బయటపడకపోవడం, మూడు రోజులపాటు గది తలుపులు తెరవకపోయినా పట్టించుకోకపోవడం నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని కళ్లకు కడుతుంది.

# దేశ అభివృద్ధిలో ఆర్థిక నిపుణుల సేవలు కీలకం : రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి




సమావేశంలో పాల్గొన్న రైతు కమిషన్ చైర్మన్

## సెంట్రల్ యూనివర్సిటీలో నేషనల్ స్టాటిస్టిక్స్ డే వేడుకలు

ఈకబురు, శేరిలింగంపల్లి : దేశం అభివృద్ధి దిశలో పరుగులు పెట్టాలంటే ఆర్థిక నిపుణుల సేవలు కీలకమని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. ప్రపంచంలో భారత్ ఆర్థికంగా పెద్దదేశంగా నిలబడడానికి గణాంక శాస్త్రవేత్త సీఆర్ రావు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గల రామానుజన్ ఆడిటోరియంలో సోమవారం నేషనల్ స్టాటిస్టిక్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ గణాంక శాస్త్రవేత్తగా సీఆర్ రావు అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు సలహాలిచ్చి, ప్రణాళిక బద్ధంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేశారన్నారు. ఇందుకోసం అప్పట్లో ఓ కమిషన్‌ను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఆతర్వాత పీవీ నర్సింహారావు ప్రధానిగా బాధ్యతలు చేపట్టే సమయానికి దేశ ఆర్థిక పరిస్థితులు బాగలేకపోవడంతో ఆర్థిక నిపుణుడైన మన్మోహన్ సింగ్ ను పిలిచి ఆర్థిక శాఖను అప్పగించారని, మన్మోహన్ సింగ్ మరోసారి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ భూ సంస్కరణలు తీసుకొచ్చారని, దాని వల్ల దేశాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడ్డాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతంలోనే ఎక్కువ వరి సాగయ్యేదని, రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలోనూ వరి సాగు పెరిగిందన్నారు. రాష్ట్రంలో వరిసాగు పెరగడానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన రైతు సంక్షేమ పథకాలే కారణమని చెప్పారు. భారత దేశంలోనే తెలంగాణ ధాన్యం పండించడంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఆర్థిక నిపుణుల సలహాలు సూచనలతోనే రాష్ట్రం దేశం ఆర్థికంగా ముందుకెళ్తుందని తెలియజేశారు.

# పసుపు బోర్డు ఓకే.. నిధులేవీ?.. అమిత్ షాకు వామపక్ష నేతల ప్రశ్న

ఈ కబురు: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఇబ్బంది కలిగించే లేబర్‌కోడ్‌లను అమలు చేయాలని పూనుకుంటున్నదని, దీని దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జూలై 9వ తేదీన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పూనుకుంటున్నాయని, ఈ సమ్మెకు వామపక్ష పార్టీలుగా మద్దతు ఇస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్మికుల మౌళిక ప్రజాస్వామ్య హక్కులను కుదించడానికి ఉద్దేశించిన కార్పొరేట్ ఎజెండాలో కేంద్రం వెళుతోందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తన నయా ఉదారవాద ఎజెండాను దూకుడుగా అమలు చేయాలని చూస్తోందని, అందులో లేబర్‌కోడ్‌లే ప్రధానంగా ఉన్నాయన్నారు. కీలకమైన జాతీయ వనరులను ముఖ్యంగా రక్షణ, కమ్యూనికేషన్‌వంటి వ్యూహాత్మక రంగాలను ప్రైవేటీకరించే దిశగా చాలా వేగంగా కేంద్రం ముందుకు వెళుతోందన్నారు.ఈ విధానాలను వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఉద్యమాలను అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని కూనంనేని సాంబశివరావు అన్నారు. రైతాంగం వ్యవసాయ కార్మికులు, విస్కృత స్థాయిలో ప్రజానీకం వ్యక్తం చేస్తున్న ఆందోళనలతో సహా కార్మిక సంఘాలు లేవనెత్తిన డిమాండ్లను జూలై 9 నాటి ఎలిగెత్తి చాటుతుందని కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. అనంతరం సీపీఐ(ఎం) సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ.. జూలై 9 నాడు నిర్వహించే సార్వత్రిక సమ్మెకు తమతో పాటు వ్యవసాయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇతర సంఘాలు పార్టీ సంపూర్ణ మద్దతిస్తున్నాయని, సమ్మె రోజు గ్రామాల్లో ప్రదర్శనలు , మండల కేంద్రాల్లో సభలకు పిలుపు నిస్తున్నామని జాన్‌వెస్లీ వెల్లడించారు.కేంద్ర మంత్రి అమిత్ షా వచ్చి నిజామాబాదులో పసుపుబోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం తప్ప, బోర్డు పనుల అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమిత్ షా వస్తున్న సందర్భంగా ఎలాంటి నిరసనలకు, ఆందోళనలకు పిలుపులేకున్నా సీపీఐ(ఎం) నిజామాబాద్‌జిల్లా కార్యదర్శి రమేష్‌బాబుతో పాటు, ఇతర వామపక్ష పార్టీల నాయకులనంతా ముందురోజే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికే పద్ధతుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాంటి చర్యలకు పూనుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు జాన్‌వెస్లీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కొంత మంది బీజేపీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో మేము అధికారంలోకి రాబోతున్నామని అమిత్ షా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న సీట్లే గల్లంతవుతాయని, బీజేపీ రాష్ట్రానికి ఏం చేసిందని గెలుస్తామని కలలుగంటుందో అర్థంకావడంలేదని పేర్కొన్నారు. నిజామాబాదు ప్రాంతంలో పసుపు ఎక్కువ ఉత్పత్తి అవుతుందని అమిత్‌షా చెప్పినప్పటికీ, ఈ బోర్డుకు కావాల్సిన యంత్రాలు తదితర పరికరాలకు ప్రతిపాదనలు గాని, కేటాయింపులు గానీ చేయలేదన్నారు పసుపు బోర్డు ప్రాంతంలోని రైతుల సమస్యలపై, కనీస మద్దతు ధరపై ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ఇదే కాకుండా, రాష్ట్రంలో ప్రాజెక్టులకు నిధులు కేటాయింపుతో పాటు, జాతీయ హోదా కూడా ఇవ్వలేదన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కూడా నిధుల కేటాయింపు చేయలేక పోయారని, అటు ఆదిలాబాదు జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని చెప్పి బీజేపీ ఎంఎల్ఏగా గెలిచిన పాయల్‌శంకర్, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని జాన్‌వెస్లీ విమర్శించారు. ఆదిలాబాదు అడవి ప్రాంతంతో పాటు, ఆసిఫాబాద్‌లోని 10 మండలాల్లో దాదాపు ఏడు లక్షల ఎకరాల భూమినంతా కాజేసీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించి, గిరిజనులనంతా ఆ ప్రాంతాల నుంచి తరిమేసే కార్యక్రమానికి పూనుకుంటున్నదని జాన్ వెస్లీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వత్తిడితోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా జీవోని తెచ్చిందని, రాష్ట్ర అభివృద్ధికి, హక్కులకు, నిధులకు, సామాజిక న్యాయానికి, రాష్ట్ర ప్రజానీకానికి పూర్తి వ్యతిరేకంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తున్న బీజేపీని ఓడించడానికి సీపీఐ(ఎం)తో సహా, ఇతర వామపక్ష పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని

# ట్రంప్, నెతన్యాహులపై ఇరాన్ 'ఫత్వా'.. పశ్చాత్తాపపడేలా చేయాలని పిలుపు

ఈ కబురు: తమ దేశం విషయంలో అమెరికా, ఇజ్రాయెల్‌ల వైఖరిని ఇరాన్ తీవ్రంగా ఖండిస్తున్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు లను లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పిస్తోంది. ఈక్రమంలోనే ఇద్దరు నేతలపై ఇరాన్‌లో 'ఫత్వా' జారీ అయ్యింది. ట్రంప్, నెతన్యాహులను శత్రువులుగా పేర్కొన్న మత పెద్ద అయతుల్లా నాసర్ మకరెం షిరాజీ ఈమేరకు చర్యలు తీసుకున్నారు.ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వాన్ని బెదిరిస్తున్న ఈ ఇరుదేశాల నాయకులను ఓడించాలని నాసర్ మకరెం షిరాజీ ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఇస్లామిక్ దేశాలు వారికి సహకారం అందించడం నిషిద్ధమని, వారి తప్పులకు పశ్చాత్తాపపడేలా చేయడం అవసరమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వానికి వ్యతిరేకులుగా పరిగణించినవారికి ఇరాన్ చట్టాల ప్రకారం మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉంటుంది.ఇరాన్‌పై అవలీలగా దాడి చేశాం: ట్రంప్ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలే లక్ష్యంగా అమెరికా ఇటీవల వాటిపై విరుచుకుపడింది. బీ2 బాంబర్ల ద్వారా 'బంకర్ బస్టర్'లను జారవిడిచింది. ఈ దాడులపై ట్రంప్ మరోసారి స్పందించారు. తాము అత్యంత సులభంగా ఫోర్డో అణు స్థావరంపై దాడి చేసినట్లు తెలిపారు. బాంబులు ప్రవేశించకుండా ఇరాన్ ఏర్పాట్లు చేసుకున్నా.. ఆ ప్రయత్నాలేవీ ఫలించలేదని వ్యాఖ్యానించారు. ఫోర్డో సహా మూడు అణు కేంద్రాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని పునరుద్ఘాటించారు.'

# నౌకలో భారీ అగ్ని ప్రమాదం.. రంగంలోకి భారత నేవీ

ఈ కబురు: భారత్ నుంచి ఒమన్‌కు వెళ్తున్న ఓ నౌకలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈమేరకు సమాచారం అందుకున్న వెంటనే భారత నౌకాదళ సిబ్బంది రంగంలోకి దిగారు. బోట్లు, హెలికాప్టర్ సాయంతో హుటాహుటిన నౌక వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గురైన నౌకలో భారత సంతతికి చెందిన 14 మంది సిబ్బంది ఉన్నట్లు నేవీ అధికారులు తెలిపారు. ''ఎం.టి యీ చెంగ్ 6 అనే నౌక గుజరాత్‌లోని కాండ్లా నుంచి ఒమన్‌కు బయల్దేరింది. అందులో భారత సంతతికి చెందిన 14 మంది సిబ్బంది ఉన్నారు. మార్గమధ్యలో 'గల్ఫ్ ఆఫ్ ఒమన్' నౌకలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇంజిన్ గదిలో మంటలు చెలరేగడంతో మొత్తం విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో సిబ్బంది అత్యవసర సాయం కోసం సందేశం పంపారు. సమీపంలో విధుల్లో ఉన్న 'ఐఎన్ఎస్ తబర్'.. వెంటనే అప్రమత్తమైంది. బోట్లు, హెలికాప్టర్ సాయంతో అగ్నిమాపక సిబ్బంది, పరికరాలను తరలించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంటలు చాలావరకు నియంత్రణలోకి వచ్చాయి'' అని భారత నౌకాదళం ట్వీట్ చేసింది. ఇదిలాఉండగా.. ఇటీవల కేరళ తీరంలో ప్రమాదానికి గురైన ఓ కంటెయినర్ నౌకలోని సిబ్బందినీ నౌకాదళం కాపాడిన విషయం తెలిసిందే. అంతకుముందు అరేబియా సముద్రంలో మునిగిపోయిన ఓ నౌకలోని 12 మందిని కాపాడింది. పలు సందర్భాల్లో సోమాలియా సముద్రపు దొంగల చేతిలో హైజాక్‌కు గురైన వాణిజ్య నౌకల్లోని సిబ్బందిని సురక్షితంగా విడిపించింది.



# పోస్టాఫీసు స్కీములు.. వడ్డీ రేట్ల ప్రకటన

పోస్టాఫీసుల ద్వారా నిర్వహిస్తున్న పలు పొదుపు స్కీములకు సంబంధించిన వడ్డీ రేట్లపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. 202526 ఆర్థిక సంవత్సరం జూలైసెప్టెంబర్ త్రైమాసికంలో దేశంలోని ప్రసిద్ధ చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథంగా ఉంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్లో తెలిపింది. అంటే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎసీఎస్ఎస్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్వై) వంటి సాధనాలపై ఆధారపడిన పొదుపుదారులకు ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో వారి రాబడిలో ఎలాంటి మార్పులు కనిపించవు.

పన్ను ప్రయోజనాలు, దీర్ఘకాలిక పొదుపు సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన ప్రభుత్వ మద్దతు పథకం పీపీఎఫ్ గత త్రైమాసికంలో మాదిరిగానే వడ్డీ రేటును కొనసాగిస్తుంది. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎసీఎస్ఎస్), సుకన్య సమృద్ధి సమృద్ధి స్కీమ్లకు ఆకర్షణీయమైన వార్షిక రేటును 8.2% కొనసాగుతుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ లో ఇన్వెస్టర్లు 7.7 శాతం, పోస్టాఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్ (పీవోఎంఐఎస్) 7.4 శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) కూడా మారలేదు. ఇది 115 నెలల మెచ్యూరిటీ వ్యవధితో 7.5% రేటును అందిస్తుంది.


ఇక పోస్టాఫీస్ సేవింగ్స్ డిపాజిట్లపై 4 శాతం వడ్డీ లభిస్తుంది. క్రమం తప్పకుండా నెలవారీ పొదుపునకు అవకాశం ఉండే ఐదేళ్ల రికరింగ్ డిపాజిట్ (ఆర్డీ) పథకం 6.7% వడ్డీ రేటును అందిస్తుంది. ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాలు గ్యారంటీ రాబడులను అందిస్తాయి, ఎంచుకున్న పథకం ఆధారంగా నెలవారీ, త్రైమాసిక లేదా వార్షిక ప్రాతిపదికన వడ్డీని జతచేస్తాయి.

ప్రధానంగా పోస్టాఫీసులు, బ్యాంకుల ద్వారా నిర్వహిస్తున్న ఈ చిన్న పొదుపు పథకాలు సురక్షితమైన, స్థిరఆదాయ రాబడిని కోరుకునే లక్షల మంది భారతీయులకు కీలక పెట్టుబడి సాధనాలు. శ్యామల గోపీనాథ్ కమిటీ సిఫారసు చేసిన విధంగా ప్రభుత్వ సెక్యూరిటీలపై రాబడులకు సంబంధించిన ఫార్ములాను ఉపయోగించి ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికి వాటి రేట్లను సమీక్షిస్తుంది. అయితే మార్కెట్ రేట్లలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి ఈ రేట్లను స్థిరంగా ఉంచాలని కేంద్రం నిర్ణయించింది.

| పథకం | వడ్డీ రేటు |
|---|---|
| పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్ | 4% |
| పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ | 6.7% |
| పోస్టాఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్ | 7.4% |
| పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ (1 సంవత్సరం) | 6.9% |
| ప్రస్థితి పోస్ట్ టైమ్ డిపాజిట్ (2 సంవత్సరాలు) | 7% |
| పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ (3 సంవత్సరాలు) | 7.1% |
| పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ (5 సంవత్సరాలు) | 7.5% |
| కిసాన్ వికాస్ పత్ర (కేవీయపీ) | 7.5% |
| పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్) | 7.1% |
| సుకన్య సమృద్ధి యోజన | 8.2% |
| నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ | 7.7% |
| సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్సీఎస్ఎస్) | 8.2% |



भारतीय डाक
India Post
Post Office Savings Account



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

నాలుగు రోజుల లాభాల పరంపరకు బ్రేక్ వేసిన భారత ఈక్విటీ బెంచ్మార్క్ సూచీలు సోమవారం నష్టాల్లో ముగిశాయి. 84,099.53 83,482.13 శ్రేణిలో ట్రేడైన బీఎస్ఈ సెన్సెక్స్ 452.44 పాయింట్లు లేదా 0.54 శాతం క్షీణించి 83,606.46 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 120.75 పాయింట్లు లేదా 0.47 శాతం క్షీణించి 25,517.05 వద్ద స్థిరపడింది.అయితే, విస్తృత మార్కెట్ ప్రధాన సూచీలను అధిగమించింది. నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 0.68 శాతం, 0.52 శాతం లాభపడ్డాయి. రంగాలవారీ సూచీలు మిశ్రమ ధోరణులను కనబరిచాయి. మహారాష్ట్ర బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూకో బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, ఫార్మా, హెల్త్కేర్, మీడియా, ఎనర్జీ షేర్లు లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఆటో, బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ, మెటల్, రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు నష్టపోయాయి. యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతి, అల్ట్రాటెక్, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, భారతీ ఎయిర్టెల్ షేర్లు నష్టపోయాయి. ట్రెంట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారత్ ఎలక్ట్రానిక్స్, టైటాన్, బజాజ్ ఫిన్సర్వ్, ఎటర్నల్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి.



## గ్రీన్‌కోలో వాటా కొనుగోలు చేసిన ఏఎం గ్రీన్

హైదరాబాద్‌కు చెందిన పునరుత్పాదక ఇంధన సంస్థ ఏఎం గ్రీన్ బీవీ (ఏఎంజీ) తన అనుబంధ సంస్థ ఏఎంజీ పవర్ బీవీ ద్వారా ఓరిక్స్ కార్పొరేషన్ నుంచి గ్రీన్‌కో ఎనర్జీ హోల్డింగ్స్‌లో 17.5 శాతం ఈక్విటీ వాటాను కొనుగోలు చేసింది. 2025 జూలై ముగింపు తరువాత గ్రీన్‌కోలో ఏఎం గ్రీన్ సుమారు 25% వాటా కలిగి ఉంటుంది. 10 గిగావాట్ల కార్యాచరణ ఆస్తులున్న పునరుత్పాదక ఇంధన అగ్రగామి అయిన గ్రీన్‌కో 2030 నాటికి 100 గిగావాట్ల నిల్వ సామర్థ్యాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా, ఎస్ఏఎఫ్, ఇతర సుస్థిర సాంకేతిక పరిజ్ఞానానికి దీర్ఘకాలిక బహిర్గతం కోసం ఏఎంజీ లక్స్ జారీ చేసిన కన్వర్టబుల్ నోట్స్‌లో ఓరిక్స్ కూడా పెట్టుబడులు పెట్టనుంది. కాకినాడలో ఏర్పాటు చేస్తున్న 1 ఎంటీపీఏ గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రం, యూనిపర్, యారా, చెంపోలిస్ టెక్నాలజీ ఆధారిత బయో 2ఎక్స్ ప్లాట్‌ఫామ్ వంటి సంస్థలతో భాగస్వామ్యం డీకార్బనైజేషన్, గ్రీన్ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్‌కు గ్రీన్‌కో కట్టుబడి ఉన్నట్లు తెలియజేస్తున్నాయి. ఏఎం గ్రీన్, గ్రీన్‌కో కలిసి ప్రపంచంలోని అత్యంత ఇంటిగ్రేటెడ్ పవర్‌టుఎక్స్ వ్యవస్థలలో ఒకదానికి మార్గదర్శకత్వం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇది ప్రపంచ ఇంధన పరివర్తనను వేగవంతం చేస్తుంది.

# అమెరికాలోని భారతీయులకు ఊరట.. రెమిటెన్స్ ట్యాక్స్ 1 శాతమే



అమెరికాలో నివసిస్తున్న భారతీయులకు పెద్ద ఊరట. భారత్‌లోని తమ కుటుంబ సభ్యులకు పంపే సొమ్ములపై ప్రతిపాదిత రెమిటెన్స్ ట్యాక్స్‌ను ఒక శాతానికే పరిమితం చేశారు. ట్రంప్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'లో తొలుత దీన్ని 5 శాతంగా నిర్ణయించారు. ఈ బిల్లు తాజా ముసాయిదాలో ఒక శాతానికి తగ్గించారు. బ్యాంక్ ఖాతాలు, డెబిట్/క్రెడిట్ కార్డు ద్వారా చేసే చెల్లింపులను పన్ను నుంచి మినహాయించారు. మనీ ఆర్డర్, క్యాషియర్ చెక్ వంటి మార్గాల్లో పంపే నగదుకే ఈ పన్ను వర్తిస్తుందని పేర్కొన్నారు.

అమెరికా నుంచి భారత్‌లోని కుటుంబీకులకు డబ్బులు పంపే భారతీయులపై 5% రెమిటెన్స్ ట్యాక్స్‌ను ఈ ఏడాది మేలో ప్రతిపాదించారు. అమెరికా పౌరులు మినహా హెచ్1బీ వీసాదార్లు, గ్రీన్‌కార్డు హోల్డర్లు విదేశాలకు పంపే నిధులపై ఈ పన్ను వర్తిస్తుందని బిల్లులో పేర్కొన్నారు. దీంతో అమెరికాలో నివసిస్తున్న కోట్లాది మంది భారతీయుల్లో ఆందోళన వ్యక్తమైంది. దీనివల్ల ఏడాదికి 1.6 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.13,600 కోట్లు) మేర పన్ను భారం పడొచ్చని అప్పట్లో అంచనా వేశారు.

బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రతినిధుల సభను దాటుకుని తాజాగా సెనెట్ ఆమోదం కూడా పొందింది. అయితే, ప్రతినిధుల సభకొచ్చేటప్పటికే ప్రతిపాదిత ఐదు శాతం పన్నును 3.5 శాతానికి తగ్గించారు. సెనెట్‌కు వచ్చిన తాజా వెర్షన్‌లో రెమిటెన్స్ పన్నును ఒక శాతంగా పేర్కొనడం భారతీయులకు ఊరట కల్పించే అంశం. మరోవైపు సెనెట్‌లో ఉత్కంఠ నడుమ స్వల్ప ఓట్లతో (51-49) ఈ బిల్లు ఆమోదం పొందింది. చివరకు ఇద్దరు రిపబ్లికన్లు కూడా ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారు. బిల్లులోని మెడికల్ ఎయిడ్‌ను, ఆహార కూపన్లను తగ్గించే ప్రతిపాదనలు, 3.8 ట్రిలియన్ డాలర్ల పన్ను విరామాన్ని వంటి అంశాలను పలువురు రిపబ్లికన్లు వ్యతిరేకిస్తున్నారు. బిల్లు మళ్లీ ప్రతినిధుల సభకు వెళ్తుంది. అక్కడ ఆమోదం పొందాక అధ్యక్షుడి దగ్గరకు వెళ్తుంది.


## షావోమీ కొత్త ఈవీ.. గంటలోనే 3 లక్షల ఆర్డర్స్

చైనాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ షావోమీ ఇటీవల ఆ దేశంలో లాంచ్ చేసిన విద్యుత్ కారుకు వాహనదారుల నుంచి విశేష స్పందన లభించింది. YU7 పేరిట లాంచ్ చేసిన ఈ కారు.. తొలి గంటలోనే 2.89 లక్షల ఆర్డర్లను సొంతం చేసుకుంది. దీంతో కంపెనీ షేర్లు 8 శాతం మేర దూసుకెళ్లాయి. అలాగే, ఎలాన్ మస్క్‌కు చెందిన కార్ల తయారీ కంపెనీకి టెస్లాకు షావోమీ రూపంలో మరో షాక్ తగిలినట్లయ్యిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తయారుచేసే షావోమీ గతేడాది ఎలక్ట్రిక్ కార్ల తయారీలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. గతేడాది మార్చిలో ఎస్‌యూ7 పేరిట తొలి విద్యుత్ కారును ఆవిష్కరించింది. తాజాగా YU7 పేరిట మరో విద్యుత్ కారును లాంచ్ చేసింది. దీని ధరను 253,500 యువాన్లుగా (35 వేల డాలర్లు) పేర్కొంది. మూడు వేరియంట్లలో లభిస్తుంది. టెస్లా వై మోడల్‌తో పోలిస్తే 4 శాతం మేర తక్కువకే దీన్ని అందిస్తోంది. వైయూ7లోని టాప్ మోడల్ 96.3 kWh బ్యాటరీ ప్యాక్‌తో వస్తోంది. ఇది సింగిల్ ఛార్జింగ్‌తో 835 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. టెస్లా మోడల్ వైలో 78.4 kWh బ్యాటరీ ప్యాక్ మాత్రమే ఉంది. ఇది సింగిల్ ఛార్జ్‌తో 719 కిలోమీటర్లు రేంజ్ ఇస్తుంది.

**టెస్లాకు కష్టమే!**

టెస్లాకు చైనా అతిపెద్ద మార్కెట్. 2025 తొలి త్రైమాసిక ఫలితాల ప్రకారం.. కంపెనీ మొత్తం ఆదాయంలో 20 శాతం ఇక్కడి నుంచే వస్తోంది.



అయితే, చైనా ఈవీ మార్కెట్‌లో 2020 నాటికి టెస్లా వాటా 15 శాతంగా ఉండగా.. 2024 నాటికి అది 10 శాతానికి దిగొచ్చింది. స్థానిక కంపెనీల నుంచి ఆ స్థాయిలో పోటీ ఎదురవుతోంది. దీన్ని తట్టుకొనేందుకు ఎప్పటికప్పుడు ధరలను తగ్గిస్తోంది. షావోమి కొత్త కారు లాంచ్ అయిన నేపథ్యంలో మరోసారి కార్ల ధరలను తగ్గించాల్సి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అంతేకాదు ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్ డ్రైవర్ అసిస్టెన్స్ సాఫ్ట్‌వేర్‌ను ఉచితంగా అందించడం, మెరుగైన ఫైనాన్స్ ఆప్షన్లు అందించడం వంటివి చేయాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.

# రైల్వే టికెట్ క్యాన్సిలేషన్.. ప్రయాణికులకు ఊరట!

రైల్వే టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీల విషయంలో ప్రయాణికులకు ఊరట కలగనుంది. వెయిటింగ్ లిస్ట్ టికెట్ కన్ఫర్మ్ కానప్పుడు లేదా క్యాన్సిల్ చేసినప్పుడు ప్రయాణికులకు ఛార్జీలను రీఫండ్ చేసేటప్పుడు కోత విధించే 'క్లరికేజ్' (క్లరికల్ ఛార్జీలు)ను తగ్గించడం లేదా మాఫీ చేసే అవకాశాన్ని రైల్వే శాఖ పరిశీలిస్తోంది. ప్రస్తుతం రిజర్వ్‌డ్ ఏసీ, నాన్ ఏసీ టికెట్లకు రూ.60, అన్‌రిజర్వ్‌డ్ సెకండ్ క్లాస్ టికెట్లకు రూ.30 వాటిని క్యాన్సిల్ చేసుకున్నప్పుడు క్లరికల్ ఛార్జీల కింద మినిహాయించుకుని మిగిలిన మొత్తం రీఫండ్ చేస్తున్నారు. ఐఆర్‌సీటీసీ వెబ్సైట్ ద్వారా క్యాన్సిల్ చేసిన టికెట్లతో సహా అన్ని వెయిటింగ్ లిస్ట్ టికెట్లను క్యాన్సిల్ చేసుకున్నప్పుడూ ఈ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీనిపై ప్రాథమిక చర్చలు ప్రారంభమైనట్లు సమాచారం. రైల్వే ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటే టికెట్ క్యాన్సిల్‌చేసుకునే ప్రయాణికులకు ముఖ్యంగా వెయిటింగ్ లిస్ట్ టికెట్లతో ఉన్న ప్రయాణికులకు ఉపశమనం లభిస్తుంది.ఎందుకంటే టికెట్ కన్‌ఫర్మ్ కాకపోతే ఆటోమేటిక్‌గా క్యాన్సిల్



అవుతుంది. ఇందులో వారి ప్రమేయం ఏ మాత్రం ఉండకపోయినా ఛార్జీలు పూర్తిగా రీఫండ్ కాకుండా క్లరికేజ్ రూపంలో రైల్వే కోత విధిస్తోంది. ఇటీవలి సంవత్సరాల్లో ఎక్కువ మంది ప్రయాణికులు కౌంటర్ల నుండి కాకుండా ఆన్‌లైన్లో టికెట్లు బుక్ చేసుకోవడంతో టికెటింగ్ కోసం రైల్వే నిర్వహణ ఖర్చులు తగ్గాయని, దీన్ని పరిగణనలోకి తీసుకొని ఛార్జీలను తగ్గించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రైల్వే వర్గాల ద్వారా తెలుస్తోంది. మరోవైపు రైల్వేకు చెందిన టికెటింగ్ అండ్ క్యాటరింగ్ విభాగమైన ఐఆర్‌టీసీ ఏసీ టికెట్లపై రూ.30, నాన్ ఏసీ టికెట్లపై రూ.15 కన్వీనియన్స్ ఫీజు వసూలు చేస్తోంది. కానీ టికెట్ క్యాన్సిల్ అయినప్పుడు క్లరికేజ్ ఆదాయం మొత్తం రైల్వేకు వెళ్తోంది.




# మాటిస్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు అంటూనే రిలీజ్ వాయిదా



విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్‌డమ్. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. మొదటి భాగాన్ని మార్చి 28న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ సినిమా పూర్తి కాకపోవడంతో మే 30కి వాయిదా వేశారు. అప్పటికీ కింగ్‌డమ్‌కు మెరుగులు దిద్దడం కంప్లీట్ కానందున జూలై 4న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. సరిగ్గా ఇదే రోజు నితిన్ తమ్ముడు చిత్రం విడుదలవుతోంది.

**మళ్లీ వాయిదా**

అయితే కింగ్‌డమ్ వాయిదా పడటం ఖాయం అంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. కింగ్‌డమ్ వాయిదా వేస్తున్నట్లు నిర్మాత నాగవంశీ ట్వీట్ చేశాడు. నేను ఏం పోస్ట్ చేసినా కింగ్‌డమ్ సినిమా గురించి తిట్లు వస్తూనే ఉంటాయని నాకు తెలుసు. మీకు వెండితెరపై ఒక అద్భుతమైన అనుభూతిని అందించేందుకు మా టీమ్ ఎంతగానో కృషి చేస్తోంది. మీకు మాటిస్తున్నా.. కింగ్‌డమ్ చూశాక మీకు కలిగే అనుభూతిని మాటల్లో చెప్పలేనంత గొప్పగా ఉంటుంది.

**కింగ్‌డమ్‌దే విజయం**

నేను ఎంతో నమ్మితే కానీ ఇలా మాట్లాడనని మీకు తెలుసు. ఎందుకంటే ఏమాత్రం తేడా వచ్చినా మీ క్రియేటివిటీ అంతా నాపై చూపిస్తారు. నేను సినిమా చూసి చెప్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు. త్వరలోనే అదిరిపోయే రిలీజ్ డేట్ టీజర్, సాంగ్ అనౌన్స్‌మెంట్‌తో కలుద్దాం అన్నాడు. దీంతో కింగ్‌డమ్ వాయిదా కన్‌ఫార్మ్ అయిపోయింది.




# యానిమల్ ఎఫెక్ట్..'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ పాత్ర ఎలా ఉండబోతుందంటే..



పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు విశేష స్పందన లభించింది. జూలై 3న ట్రైలర్ ఆవిష్కరణ జరగనుంది.

'హరి హర వీరమల్లు' చిత్రానికి సంబంధించి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని మేకర్స్ చెప్పుకొచ్చారు. ఇది పవన్ కళ్యాణ్ మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషం. అలాగే పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ కనిపించని విధంగా మొదటిసారి చారిత్రక యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇక 'యానిమల్' సినిమాలో తనదైన నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. 'హరి హర వీరమల్లు'లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్ర పోషిస్తుండటం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు.

నిజానికి బాబీ డియోల్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ప్రారంభంలోనే చిత్రీకరించారు. కానీ, 'యానిమల్'లో బాబీ నటనను చూసిన తర్వాత దర్శకుడు జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు'లో ఆయన పాత్రను పునః రచించాలని నిర్ణయించుకున్నారు. ఆ పాత్రను సరికొత్తగా తీర్చిదిద్ది, మరింత శక్తివంతంగా మలిచారు.

బాబీ డియోల్ గురించి జ్యోతి కృష్ణ ఇలా అన్నారు.. "యానిమల్ చిత్రంలో బాబీ డియోల్ నటన అద్భుతం. పాత్రకు సంభాషణలు లేకపోయినా, హావభావాల ద్వారానే భావోద్వేగాలను వ్యక్తపరిచిన ఆయన అసమాన ప్రతిభ ఆశ్చర్యపరిచింది. అందుకే మా సినిమాలో కూడా ఆయన పాత్ర కోణాన్ని మార్చి, పూర్తిగా సరికొత్త రూపం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను" అని జ్యోతి కృష్ణ తెలిపారు. జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని విభాగాల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. బాబీ డియోల్ పోషించిన ఔరంగజేబు పాత్ర విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బాబీ డియోల్ నటనలోని భావోద్వేగ లోతును తీసుకురావడం కోసం.. ఆ పాత్రను ఎంతగానో మెరుగుపరిచారు. జ్యోతి కృష్ణ దిద్దిన మెరుగులతో ఔరంగజేబు పాత్ర మరింత బలంగా, ఆకర్షణీయంగా మారింది.

యానిమల్ తర్వాత బాబీ డియోల్ సరికొత్త స్టార్‌డమ్ చూశారు. ఆ స్టార్‌డమ్ కి న్యాయం చేయడానికి మరియు ఆయనపై ఉన్న అంచనాలను అందుకోవడానికి ఔరంగజేబు పాత్రకు మరింత ఆకర్షణీయమైన ఆర్క్ అవసరమని జ్యోతి కృష్ణ భావించారు. అందుకే ఆ పాత్ర వ్యక్తిత్వం, నేపథ్య కథ, ఆహార్యం వంటి అంశాల్లో కీలక మార్పులు చేశారు. "నేను సవరించిన స్క్రిప్ట్‌ను చెప్పినప్పుడు, బాబీ గారు చాలా ఉత్సాహపడ్డారు. ఆయన తనని తాను కొత్తగా ఆవిష్కరించుకోవడానికి ఇష్టపడే నటుడు. హరి హర వీరమల్లులో బాబీ డియోల్ ఎంతో శక్తివంతంగా కనిపిస్తారు. ఆయనతో కలిసి పని చేయడం గొప్ప అనుభవం" అని దర్శకుడు జ్యోతి కృష్ణ పేర్కొన్నారు.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభగల సాంకేతిక బృందం సహకారంతో ఈ చిత్రం ఒక దృశ్య కావ్యంగా రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంటుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది. 'హరి హర వీరమల్లు' చిత్రం జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.

# డైరెక్ట్‌గా ఓటీటీకి సలార్ హీరో సినిమా.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

సలార్ మూవీతో టాలీవుడ్ ప్రేక్షకుల్లో ఫేమ్ తెచ్చుకున్న హీరో పృథ్వీరాజ్ సుకుమారన్. ఆ తర్వాత ఆడుజీవితం సినిమాతో మరోసారి సినీ ప్రియులను అలరించాడు. ఈ ఏడాది ఎంపురాన్2 మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. మోహన్ లాల్ కీలక పాత్ర పోషించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాకు తానే స్వయంగా దర్శకత్వం వహించారు.

ప్రస్తుతం మరో యాక్షన్ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కాయోజ్ ఇరానీ దర్శకత్వం వహిస్తోన్న సర్‌జమీన్ అనే బాలీవుడ్‌లో చిత్రంలో కనిపించనున్నారు. ఈ మూవీలో కాజోల్ హీరోయిన్‌గా కనిపించనుంది. దేశభక్తి నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ సైఫ్ అలీ ఖాన్ తనయుడు ఇబ్రహీం అలీ ఖాన్ కీ రోల్ ప్లే చేస్తున్నాడు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమార్ ఆర్మీ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీ స్ట్రీమింగ్ డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాను నేరుగా ఓటీటీలోనే విడుదల చేయనున్నారు.

సర్‌జమీన్ మూవీని జూలై 25 నుంచి జియో హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ మేరకు అఫీషియల్ ప్రకటన పేరుతో ఓ వీడియోను పంచుకున్నారు. ఈ చిత్రంలో ఇబ్రహీం అలీ ఖాన్ ఉగ్రవాదిగా కనిపంచనున్నట్లు తాజాగా రిలీజ్ చేసిన వీడియో చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాతోనే కాయోజ్ ఇరానీ డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్నారు.

సర్‌జమీన్' కథేంటంటే?

కశ్మీర్ నేపథ్యంతో ఈ మూవీని తెరకెక్కించారు. తన విధి పట్ల ఎంతో నిబద్ధత చూపించే విజయ్ మీనన్ (పృథ్వీరాజ్) చుట్టూ తిరుగుతుంది. ఇక ఈ సినిమాలో మీరా పాత్రలో కాజోల్, హర్మన్ పాత్రలో ఇబ్రహీం అలీ ఖాన్ నటించారు. మాతృభూమిని కాపాడటం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు అనే క్యాప్షన్‌తో జియోహాట్‌స్టార్ ఈ వీడియోను షేర్ చేసింది.




# శ్రీదేవితో పనిచేశా.. తన గురించి నాకు బాగా తెలుసు: పూనమ్ ధిల్లాన్

టాలీవుడ్ ప్రియుల గుండెల్లో అతిలోక సుందరిగా ముద్రవేసుకున్న హీరోయిన్ శ్రీదేవి. బాలీవుడ్‌తో పాటు తెలుగులోనూ స్టార్ హీరోయిన్‌గా మెప్పించింది. తాజాగా ఆమెపై మరో నటి, హీరోయిన్ పూనమ్ ధిల్లాన్ ప్రశంసలు కురిపించారు. అందరూ అనుకున్నట్లుగా తానేమీ తెలివితక్కువ వ్యక్తి కాదని తెలిపింది. తను చాలా అందమైన, అద్భుతమైన మనిషి అని అన్నారు. మీడియాలో చూపినట్లుగా మాటలు రాని వ్యక్తి కాదని పేర్కొన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన నటి పూనమ్ ధిల్లాన్.. శ్రీదేవిని ఉద్దేశించి ఇలా కామెంట్స్ చేశారు.

నటి పూనమ్ ధిల్లాన్ మాట్లాడుతూ.. 'శ్రీదేవి చాలా తెలివైన నటి. మీడియా ఆమెను మాటలు రాని వ్యక్తిగా ముద్ర వేసింది. కానీ ఆమె అంత తెలివైనది కాదు. తనను అమాయకురాలిగా ముద్ర వేయడం అదంతా ఒక కుట్ర అని నేను చెప్తున్నా. ఎందుకంటే ఆమె చాలా తెలివిగల అమ్మాయి. అలా కాకపోతే ఆమె అంత అద్భుతమైన నటి ఎలా అవుతుంది? అందుకే శ్రీదేవి అమాయకురాలిగా నమ్మడాన్ని నిరాకరిస్తున్నా. నేను ఎల్లప్పుడూ ఆమె పనిని ఆరాధించేదాన్ని. తనతో కలిసి రెండు చిత్రాలలో పనిచేశా. శ్రీదేవి చాలా నిగ్రహం కలిగిన వ్యక్తి.' అని పంచుకుంది. కాగా.. శ్రీదేవి, పూనమ్ ధిల్లాన్ 'సోనే పే సుహాగా', 'జుదాయి' వంటి చిత్రాల్లో కలిసి పనిచేశారు.

ఇక సినిమాల విషయానికొస్తే నటి పూనమ్ ధిల్లాన్ చివరిసారిగా రితేష్ దేశ్‌ముఖ్, తమన్నా భాటియా నటించిన 'ప్లాన్ ఎ ప్లాన్ బి'లో కనిపించింది. ఆమె జియో హాట్‌స్టార్ షో 'దిల్ బెకరార్'లో కూడా కనిపించనుంది.





# 'నేను ఏం మాట్లాడిన అలానే తీసుకుంటారు'.. విడాకుల రూమర్స్‌పై అభిషేక్ బచ్చన్!

బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్‌ఐశ్వర్య జంటపై గత కొన్ని నెలలుగా రూమర్స్ వస్తూనే వినిపిస్తున్నాయి. వీరిద్దరు విడాకుల తీసుకోబోతున్నారంటూ చాలాసార్లు కథనాలొచ్చాయి. గతంలో ఐశ్వర్య రాయ్ తన కూతురు ఆరాధ్యతో కలిసి చాలాసార్లు కనిపించడంతో ఈ రూమర్స్ ఎక్కువయ్యాయి. అంతేకాకుండా ఐశ్వర్య బర్త్ డే ఆలస్యంగా విష్ చేయడం.. ఆమెతో అభిషేక్ బచ్చన్ ఎక్కువగా కనిపించకపోవడంతో విడాకుల వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే ఈ వార్తలపై అభిషేక్ ఇప్పటివరకు స్పందించలేదు.తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన అభిషేక్ బచ్చన్.. తనపై వస్తున్న రూమర్స్‌పై స్పందించారు. సోషల్ మీడియాలో తన గురించి జరుగుతున్న తప్పుడు సమాచారంపై తాను ఎందుకు స్పందించలేదనే విషయాన్ని వెల్లడించారు. నెగెటివ్ వార్తలు రాయడం అనేది ఈ రోజుల్లో కొత్త ట్రోలింగ్ ట్రెండ్ అని అభిషేక్ అన్నారు. తాను ఏం మాట్లాడిన ప్రజలు నెగెటివ్‌గానే తీసుకుంటారని స్పష్టం చేశారు.అభిషేక్ బచ్చన్ మాట్లాడుతూ.. "గతంలో నా గురించి వచ్చిన కథనాలేవీ నన్ను ఎలాంటి ప్రభావితం చేయలేదు. ఎందుకంటే ఈ రోజు నాకు ఒక కుటుంబం ఉంది. నేను ఏదైనా మాట్లాడితే అది వారిని చాలా బాధ పెడుతుంది. నేను ఏం చెప్పినా ప్రజలు దాన్ని నెగెటివ్‌గానే తీసుకుంటారు. ఎందుకంటే నెగెటివ్ వార్తలే ఎక్కువగా అమ్ముడవుతాయి. అలాంటి ప్రతికూలతను బయటపెట్టే వ్యక్తులు తమ మనస్సాక్షితో జీవించాలి. ఇక్కడ మనందరికీ కూడా కుటుంబాలు ఉన్నాయి. ఈ రోజుల్లో ఇది ఒక కొత్త ట్రోలింగ్ ఫ్యాషన్. మీరు సోషల్ మీడియాలో ఏదైనా చెప్పే బదులు.. డైరెక్ట్‌గా నాతో వచ్చి చెప్పడానికి మీకు అనుమతి ఇస్తా. కానీ నా ఎదురుగా వచ్చి చెప్పడానికి మీకు ధైర్యం ఉండదు. ఎవరైనా నా ఎదురుగా వచ్చి మాట్లాడితే వారిని స్వయంగా నేనే గౌరవిస్తా" అని అన్నారు. కాగా.. అభిషేక్ ప్రస్తుతం కాళిధర్ లపతా చిత్రంలో కనిపించనున్నారు. ఈ సినిమాకు మధుమిత దర్శకత్వం వహించారు. మరోవైపు అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ 2007లో వివాహం చేసుకున్నారు. ఈ జంటకు 13 ఏళ్ల కుమార్తె ఆరాధ్య బచ్చన్ ఉన్నారు.



# దిల్ రాజు బయోపిక్.. హీరోగా ఎవరు సెట్ అవుతారంటే?

నితిన్ హీరోగా నటించిన తాజా చిత్రం 'తమ్ముడు'. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలకపాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పై దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం జూలై 4న రిలీజ్ కానుంది. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీ అయిపోయారు మేకర్స్. ఈ నేపథ్యంలోనే హీరో నితిన్ దిల్ రాజుతో ఇంటర్వ్యూ నిర్వహించారు.

ఈ ఇంటర్వ్యూలో నితిన్ దిల్ రాజు మధ్య సరదా సంభాషణ జరిగింది. భవిష్యత్తులో మీ బయోపిక్ తీసే అవకాశముందా? అని నితిన్ ప్రశ్నించారు. అందుకు తగిన కంటెంట్ ఉంటుందా? అని అడిగారు. దీనికి దిల్ రాజు సమాధానమిచ్చారు. కచ్చితంగా కావాల్సిన కంటెంట్ ఉంటుంది.. దాదాపు 30 ఏళ్లకు పైగా ఇండస్ట్రీలో ఉన్నానని తెలిపారు. ఒకవేళ బయోపిక్ తీస్తే హీరోగా ఎవరైతే సెట్ అవుతుందని నితిన్ అడిగారు. చాలామంది నితిన్ నీ తమ్ముడిలా ఉంటారని చెబుతారు. అది నువ్వు ఒక్కడినే అని నాకు అనిపిస్తోందని అన్నారు.



# ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు.. బుమ్రా అందుబాటులోనే..: అసిస్టెంట్ కోచ్




ఇంగ్లాండ్, భారత్ మధ్య జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్టు మొదలనుంది. ఈ మ్యాచ్ సెలక్షన్‌కు బుమ్రా అందుబాటులో ఉంటాడని టీమ్‌ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే తెలిపాడు. ఫిట్‌నెస్ సమస్యల దృష్ట్యా ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో బుమ్రా మూడింటిలో మాత్రమే ఆడించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ ముందే నిర్ణయించిన సంగతి తెలిసిందే. తొలి టెస్టులో టీమ్‌ఇండియా ఓటమిపాలై 01తో సిరీస్‌లో వెనుకబడింది. రెండో మ్యాచ్‌లో బుమ్రా ఆడకపోతే భారత్‌కు అది గట్టిదెబ్బే. 'బుమ్రా కచ్చితంగా రెండో టెస్టుకు అందుబాటులో ఉంటాడు. అతను ఐదు మ్యాచ్‌ల్లో మూడే ఆడతాడని మనందరికి ముందు నుంచే తెలుసు. గత మ్యాచ్ తర్వాత కోలుకోవడానికి అతడికి ఎనిమిది రోజుల సమయం లభించింది. కానీ.. పరిస్థితులు, పనిభారాన్ని దృష్టిలో తదుపరి నాలుగు మ్యాచ్‌ల్లో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ఆలోచిస్తున్నాం. ఈ విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇతర ఆటగాళ్ల పనిభారంపై కూడా దృష్టిపెట్టాం. సాంకేతికంగా టెక్నికల్‌గా బుమ్రా మ్యాచ్ సెలక్షన్‌కు అందుబాటులో ఉన్నాడు. ఈ టెస్ట్‌లో బుమ్రాను ఆడించడం వల్ల లాభం జరుగుందని భావిస్తే చివరి నిమిషంలో మేము ఆ నిర్ణయం తీసుకుంటాం. వాతావరణం, పిచ్ ఎలా స్పందిస్తుందనే దానిపై అది ఆధారపడి ఉంటుంది' అని ర్యాన్ టెన్ డస్కాటే పేర్కొన్నాడు. అంతేకాకుండా బర్మింగ్‌హామ్ టెస్టులో భారత్ ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశముందన్నాడు.

**తుది జట్టును ప్రకటించిన ఇంగ్లాండ్**

ఇక, భారత్‌తో రెండో టెస్టు కోసం ఇంగ్లాండ్ తమ తుది జట్టును ప్రకటించింది. తొలి టెస్టులో ఆడిన జట్టునే యథావిధిగా కొనసాగించింది. జోఫ్రా ఆర్చర్‌ను తీసుకుంటారని ప్రచారం జరిగినా అతడికి ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం కల్పించలేదు. **ఇంగ్లాండ్ తుది జట్టు: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్ , జోష్ టంగ్, షోయబ్ బషీర్.**




## ప్రొ లీగ్ నుంచి భారత జట్టు అవుట్

**బెర్లిన్:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్ నుంచి భారత మహిళల జట్టు నిర్రష్కమించింది. ఆదివారం 2024-2025 సీజన్ ముగిసింది. చివరిదైన యూరోపియన్ అంచె పోటీల్లో ఆడిన అన్ని మ్యాచ్‌లు ఓడిపోయిన భారత్ చివరిదైన తొమ్మిదో స్థానంలో నిలిచి ప్రొ లీగ్ నుంచి అవుటైంది. చైనాతో జరిగిన ఆఖరి మ్యాచ్‌లో భారత్ 2-3 గోల్స్ తేడాతో ఓడిపోయింది. భారత జట్టుకు సునెలితా టొప్పో (9వ నిమిషంలో), రుతుజా (38వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. చైనా నుంచి జంగ్ ఇంగ్ (19వ, 39 నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా... జు వెన్ యు (53వ నిమిషంలో) ఒక గోల్ సాధించింది. నిజానికి శనివారం చైనాతో జరిగిన తొలి మ్యాచ్ ఓటమితోనే ప్రొ లీగ్ బెర్త్ గల్లంతయ్యింది. అయితే అసాధ్యమైన భారీ గోల్స్ తేడాతో పేపర్లో ఉన్న అవకాశం తాజా పరాజయంతో దూరమైంది. తొమ్మిది జట్లు పోటీపడిన ఈ లీగ్‌లో భారత్ 16 మ్యాచ్‌లాడి 10 పాయింట్లతో అట్టడుగున నిలిచింది. ఇలా ఆఖరి స్థానంలో నిలిచిన జట్టు ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ నుంచి అనర్హతకు గురవుతుంది. మళ్లీ లీగ్‌లోకి అర్హత సంపాదించాలంటే వచ్చే ఏడాది ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో ఆడిన అందులో మెరుగైన స్థానం సాధిస్తేనే ప్రొ లీగ్ బెర్త్ లభిస్తుంది.






## భారత స్పిన్నర్ డ్రీమ్ టీమ్.. కోహ్లీ, రోహిత్‌కు దక్కని చోటు

ఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్‌ఇండియా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. భారత్ ఈ ట్రోఫీ నెగ్గడంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కీలకపాత్ర పోషించాడు. మూడు మ్యాచ్‌లు ఆడి 9 వికెట్లు పడగొట్టాడు. ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌లపై దృష్టిసారించిన వరుణ్.. తాజాగా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో యూట్యూబ్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. టీ20 ఫార్మాట్‌లో ఆల్‌టైమ్ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకోమని చక్రవర్తిని అశ్విన్ కోరాడు. కానీ, ఇప్పటి వరకు ఎవరితోనైతే కలిసి ఆడావో వారిలో నుంచే టీమ్ ఎంపిక ఉండాలని చక్రవర్తికి అశ్విన్ షరతు పెట్టాడు. భారత్ నుంచి వరుణ్ ముగ్గురు ఆటగాళ్లను ఎంచుకోగా అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేరు. ఆసక్తికర విషయం ఏంటంటే వరుణ్ చక్రవర్తి 2021 టీ20 ప్రపంచకప్ సమయంలో కోహ్లీ సారథ్యంలోనే పొట్టి ఫార్మాట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఈ ఏడాది ఆరంభంలో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డేల్లోకి ఎంట్రీ ఇచ్చి ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడాడు. గ్రూప్ దశలో కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో (5/42) అదరగొట్టాడు.

చక్రవర్తి తన డ్రీమ్ టీమ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్, ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్‌ను ఓపెనర్లుగా ఎంచుకున్నాడు. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మూడో స్థానంలో, విండీస్ హిట్టర్ నికోలస్ పూరన్‌ను నాలుగో స్థానంలో తీసుకున్నాడు. వికెట్‌కీపర్‌గా హెన్రిచ్ క్లాసెన్, ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్య, ఆండ్రీ రస్సెల్‌ను ఎంచుకున్నాడు. స్పిన్ కోటాలో సునీల్ నరైన్, రషీద్ ఖాన్‌ను.. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మతీశా పతిరనలకు అవకాశం కల్పించాడు.




## 'కెప్టెన్ కూల్' ట్రేడ్ మార్క్ కోసం ధోనీ దరఖాస్తు.. ఆమోదం తెలిపిన రిజిస్ట్రీ

టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అనగానే మనకు గుర్తొచ్చేది 'కెప్టెన్ కూల్' ట్యాగ్ లైన్. సారథిగా భారత్‌కు మూడు ఐసీసీ టైటిళ్లతో పాటు మరెన్నో అపురూప విజయాలు అందించిన ధోనీ మైదానంలో ఎప్పుడూ కూల్‌గా ఉండేవాడు. తీవ్రమైన ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉంటూ సరైన నిర్ణయాలు తీసుకునేవాడు. అందుకే ఫ్యాన్స్ అతడిని ముద్దుగా 'కెప్టెన్ కూల్' అని పిలుస్తారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆ నిక్‌నేమ్‌పై హక్కులు పొందేందుకు ట్రేడ్ మార్క్ దరఖాస్తు చేసుకున్నాడు. దీనిని స్పోర్ట్స్ ట్రైనింగ్, కోచింగ్ సర్వీస్, ట్రైనింగ్ సెంటర్ల కోసం వినియోగించనున్నారు. ట్రేడ్ మార్క్స్ రిజిస్ట్రీ పోర్టల్ ప్రకారం ధోనీ దరఖాస్తుకు ఇప్పటికే ఆమోదం లభించింది. 2025 జూన్ 16న ప్రచురితమైన అధికారిక ట్రేడ్‌మార్క్ జర్నల్‌లో ఇది వచ్చింది. ఆమోదం తెలిపిన నాటి నుంచి 120 రోజుల్లోపు ఏదైనా థర్డ్‌పార్టీ నుంచి అభ్యంతరాలు రాకుంటే ట్రేడ్ మార్క్ మంజూరు చేస్తారు.

అనేక ప్రయత్నాల తర్వాత చట్టపరంగా ట్రేడ్‌మార్క్ పొందడం పట్ల ధోనీ న్యాయవాది మాన్సి అగర్వాల్ హర్షం వ్యక్తం చేశారు. 'ఈ ట్రేడ్ మార్క్ కోసం అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. మొదటగా ట్రేడ్ మార్క్ కోసం దరఖాస్తు చేసినప్పుడు రిజిస్ట్రీ ట్రేడ్ మార్క్ చట్టంలోని సెక్షన్ 11 (1) కింద అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పటికే రికార్డులో ఇలాంటి పదం ఉన్నందున ప్రజలు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. కానీ, కెప్టెన్ కూల్ అనే ట్యాగ్‌లైన్‌తో ధోనీకి ప్రత్యేకమైన అనుబంధం ఉందని రిజిస్ట్రీ ఎదుట వాదించాం. ఈ ముద్దుపేరును అనేక సంవత్సరాలుగా ధోనీ అభిమానులు, మీడియా విపరీతంగా వాడుతోందని రిజిస్ట్రీ దృష్టికి తీసుకెళ్లాం. కెప్టెన్ కూల్ అనే ట్యాగ్ లైన్ ధోనీకి మారుపేరుగా మారిపోయింది. ఇది కేవలం క్రీడలు, ఎంటర్‌టైన్‌మెంట్ సేవలకు మాత్రమే వినియోగిస్తాం. దీంతో గందరగోళానికి అయ్యే అవకాశం లేదని వాదనలు వినిపించాం' అని మాన్సి అగర్వాల్ తెలిపారు. ధోనీ తరఫు న్యాయవాది వాదనలతో ట్రేడ్ మార్క్ రిజిస్ట్రీ అంగీకరించింది. ఈ నిక్‌నేమ్ కేవలం ఆకర్షణీయమైన ట్యాగ్ మాత్రమే కాదని, ధోనీ వ్యాపార బ్రాండింగ్‌లో కీలకపాత్ర పోషిస్తుందని అభిప్రాయపడింది.

# నేను మళ్లీ ఆడగలనా!




లండన్: "నేను మళ్లీ ఆడగలనా?".. 2022లో కారు ప్రమాదంలో కొద్దిలో ప్రాణాలతో బయటపడి ఆసుపత్రిలో చేరిన తర్వాత స్టార్ వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్.. అడిగిన ప్రశ్న ఇది. ఈ విషయాన్ని అతడికి చికిత్స అందించిన ప్రముఖ వైద్యుడు దిన్షా పార్దీవాలా వెల్లడించారు. "పంత్‌ను ఆసుపత్రికి తీసుకొచ్చినప్పుడు అతడికి కుడి మోకాలి భాగం పక్కకు తొలగిందని గుర్తించాం. కుడి చీలమండకు కూడా బలమైన గాయమైంది. ఇక చాలా ప్రదేశాల్లో గాయాలు అయ్యాయి. చర్మం చీరుకుపోయింది. కారులోంచి బలంగా బయటకు లాగడంతో గాజు ముక్కలు అతడి శరీరంలోకి గుచ్చుకుపోయాయి. ముఖ్యంగా వెన్ను భాగంలో ఇలాంటి గాయాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితిలో వచ్చిన పంత్.. 'నేను తిరిగి ఆడగలనా' అని ప్రశ్నించాడు" అని పార్దీవాలా గుర్తు చేసుకున్నారు. ఘోరమైన రోడ్డు ప్రమాదమే అయినా పంత్‌కు కొన్ని కీలక భాగాల్లో తీవ్రమైన గాయాలు కాకపోవడమే అతడిని కాపాడిందని ఆయన తెలిపారు. "సాధారణంగా ఇలాంటి ప్రమాదాల్లో కారు బోల్తా పడి మంటలకు ఆహుతి అవుతుంది. ప్రయాణించేవాళ్లు చనిపోయే అవకాశాలే ఎక్కువగా ఉంటాయి. బతికినా కాళ్లు, చేతులు కోల్పోతారు. పంత్ అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. రక్తనాళాలు పెద్దగా దెబ్బ తినకపోవడంతో ప్రధాన అవయవాలకు ఇబ్బంది కాలేదు. మోకాలికే బాగా గాయమైంది. చర్మం చీరుకుపోవడంతో కదలడానికి చాలా కష్టపడ్డాడు. అతడు కోలుకోవడానికి అంత సమయం పట్టడానికి కారణం అదే. పళ్లు తోముకోవడానికి కూడా పంత్ చాలా ఇబ్బంది ఎదుర్కొన్నాడు" అని పార్దీవాలా తెలిపారు. పంత్ మోకాలికి క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి వైద్యులు నాలుగు లిగ్మెంట్లను పునరుద్ధరించారు. రెండేళ్ల విరామం తర్వాత తిరిగి అతడు మైదానంలోకి అడుగుపెట్టాడు.



## ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డ్‌పై యశస్వి జైస్వాల్ కన్ను

యశస్వి జైస్వాల్ టెస్ట్ క్రికెట్‌లో ఓ మైలురాయికి అడుగు దూరంలోనే ఉన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో టీమ్‌ఇండియా తరఫున అత్యంత వేగంగా 2000 పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచే అవకాశానికి చేరువగా వచ్చాడు. ప్రస్తుతం ఆ రికార్డు సంయుక్తంగా.. రాహుల్ ద్రవిడ్ , వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉంది. వీరిద్దరూ ఈ ఫీట్‌ను 40 ఇన్నింగ్స్‌ల్లో సాధించారు. మొదట ద్రవిడ్ 1999లో న్యూజిలాండ్‌పై, వీరేంద్ర సెహ్వాగ్ 2004లో ఆస్ట్రేలియాపై ఈ రికార్డును సొంతం చేసుకున్నారు. యశస్వి జైస్వాల్ 2023 జులైలో వెస్టిండీస్‌తో తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. అతడు ఇప్పటి వరకు 38 ఇన్నింగ్స్‌ల్లో 52.86 యావరేజ్‌తో 1903 పరుగులు చేశాడు. జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియాకు జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో జైస్వాల్ మరో 97 పరుగులు సాధిస్తే.. ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డ్‌ను అధిగమించే అవకాశం ఉంది. లీడ్స్‌లో హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 159 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఇందులో 16 ఫోర్లు, 6 సిక్స్‌లు ఉన్నాయి. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం విఫలమయ్యాడు. 11 బంతుల్లో కేవలం 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ బాట పట్టాడు. మిగతా ఆటగాళ్లలో టోని డి జోర్జి 0, బ్రీట్జ్కే 13, ముల్డర్ 17, బెడింగ్హామ్ 0, వెర్రిన్ 10, కెప్టెన్ కేశవ్ మహారాజ్ 21, కోడి యూసఫ్ 27, మఫాకా 9 (నాటౌట్) పరుగులు చేశారు. జింబాబ్వే బౌలర్లలో చివంగ 4, ముజరబానీ 2, మసరడ్జ, మసెకెస తలో వికెట్ తీశారు.

**ఫ్లవర్ సరసన విలియమ్స్**

ఈ మ్యాచ్‌లో సెంచరీతో విలియమ్స్ జింబాబ్వే మాజీ ఆటగాళ్లు గ్రాంట్ ఫ్లవర్, బ్రెండన్ టేలర్ సరసన చేరాడు. ఫ్లవర్, టేలర్, విలియమ్స్ టెస్ట్‌ల్లో తలో ఆరు సెంచరీలు చేసి జింబాబ్వే తరఫున ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నారు. టెస్ట్‌ల్లో జింబాబ్వే తరఫున అత్యధిక సెంచరీల రికార్డు ఆండీ ఫ్లవర్ పేరిట ఉంది.